# మధ్యయుగం

1. మొదటి పానిపట్టు యుద్ధం ఎప్పుడు జరిగింది?
ఎ) క్రీ.శ. 1524 బి) క్రీ.శ. 1525 సి) క్రీ.శ. 1526 డి) క్రీ.శ. 1527

2. కాణ్వా యుద్ధం ఎవరెవరి మధ్య జరిగింది?
ఎ) బాబర్ – ఇబ్రహీం లోడి బి) బాబర్ – రాణా సంగ్రామ సింహుడు
సి) బాబర్ – హుమాయున్ డి) హుమాయున్ – షేర్‌షా

3. అక్బర్ సంరక్షకుడు?
ఎ) హుమాయున్ బి) అమర్‌సింగ్ సి) జైసింగ్ రాథోడ్ డి) బైరాంఖాన్

4. రెండవ పానిపట్టు యుద్ధంలో (1556) ఓడిపోయినవారు?
ఎ) బైరాంఖాన్ బి) షేర్‌షా సి) హుమాయున్ డి) హేము

5. అక్బర్‌ను ఎదిరించి పోరాడిన చాంద్ బీబీ ఏ రాజ్యానికి చెందినది?
ఎ) మేవాడ్ బి) అహ్మద్‌నగర్ సి) మాల్వా డి) కాన్పూర్

6. జహంగీర్‌చే చంపబడిన శిక్కు మతగురువు?
ఎ) గోవింద్ సింగ్ బి) అర్జున్ సింగ్ సి) అమర్ సింగ్ డి) నానక్

7. ఎవరి పాలనా కాలాన్ని మొగలులు చరిత్రలో స్వర్ణయుగంగా చెపుతారు?
ఎ) అక్బర్ బి) బాబర్ సి) షేర్‌షా డి) షాజహాను

8. సిక్కుల మతగురువైన తేజ్ బహదూర్‌ను చంపించిన మొగల్ చక్రవర్తి?
ఎ) ఔరంగజేబ్ బి) జహంగీర్ సి) షాజహాన్ డి) అక్బర్

9. సామ్రాజ్యాన్ని 'సుభాలు'గా విభజించిన మొగల్ చక్రవర్తి?
ఎ) అక్బర్ బి) బాబర్ సి) ఔరంగజేబు డి) జహంగీర్

10. ''మన్సబ్‌దారీ పద్ధతి'' అంటే?

ఎ) వికేంద్రీకృత పాలనా విభాగం
బి) భూమిశిస్తు పద్ధతి
సి) గ్రామ పాలనా నిర్వహణ పద్ధతి
డి) సైనిక సంస్కరణ

11. గ్రామాధికారులకు శాంతి భద్రతలు కాపాడే బాధ్యతను అప్పగించినవాడు?

ఎ) అక్బర్ బి) షేర్‌షా సి) శివాజీ డి) ఔరంగజేబ్

12. జిజియా పన్నును రద్దుచేసినవాడు?

ఎ) షేర్‌షా బి) అక్బర్ సి) బైరాంఖాన్ డి) బీర్‌బల్

13. ఫతేపూర్ సిక్రిలోని ప్రార్థనామందిరం

ఎ) ఇబాదత్ ఖాన్ బి) కుతుబ్‌మినార్ సి) గోల్‌గుంబజ్ డి) జామామసీద్

14. అక్బర్ ''దిన్-ఇ-ఇలాహి'' అనే నూతన మతాన్ని ఏ సంవత్సరంలో ప్రకటించాడు?

ఎ) 1575 బి) 1578 సి) 1582 డి) 1585

15. 'ముతావాసిబ్' అనే మతాధికారులను ఔరంగజేబ్ ఎందుకు నియమించాడు?

ఎ) ప్రజల నైతిక జీవనాన్ని గమనించడం
బి) ముస్లిం మత ప్రచారం కోసం
సి) మత మార్పిడులను నిరోధించాటానికి
డి) మత మార్పిడులను ప్రోత్సహించడానికి

16. మొగల్ పాలనాకాలంలో ఇత్తడి పరిశ్రమకు పేరుపొందిన నగరం?

ఎ) బెనారస్ బి) ఢిల్లీ సి) అహ్మదాబాద్ డి) పాట్నా

17. గ్రాండ్ ట్రంక్ రోడ్లను నిర్మించినవాడు?

ఎ) బాబర్ బి) అక్బర్ సి) షేర్‌షా డి) షాజహాన్

18. పారశిక గ్రంథాలను అనువాదం చేసిన మొగల్ యువరాజు?

ఎ) కుర్రం
బి) ధారాషుకో
సి) రెండవ అక్బర్
డి) మొదటి బహదూర్ షా

19. తాజ్‌మహల్ ఏ నది ఒడ్డున ఉంది?

ఎ) యమునా బి) గంగా సి) నర్మదా డి) హుగ్లీ

20. శివాజీ యుద్ధ గురువు?

ఎ) జిజియాబాయి బి) దాదాజీ కొండదేవ్ సి) బాజీరావ్ పీష్వా డి) షాజీ భోంస్లే

21. 'పురంధర్ సంధ' ఏ సంవత్సరంలో జరిగింది?

ఎ) 1664 బి) 1665 సి) 1674 డి) 1675

22. పురంధర్ సంధి ఎవరెవరి మధ్య జరిగింది?

ఎ) శివాజీ – ఔరంగజేబ్ బి) బీజాపూర్ సుల్తాన్ – శివాజీ

సి) రాజా జైసింగ్ – శివాజీ డి) శివాజీ – అఫ్జల్ ఖాన్

23. శివాజీ కాలంలో పన్నువిధానం?

ఎ) పంటలో 2/5వ వంతు బి) పంటలో 1/3వ వంతు

సి) పంటలో 1/5వ వంతు డి) పంటలో 2/3వ వంతు

24. భారతదేశానికి మొదట సముద్ర మార్గాన్ని కనుగొన్నవారు?

ఎ) డచ్‌వారు బి) బ్రిటీష్ వారు సి) ఫ్రెంచి వారు డి) పోర్చ్‌గీస్ వారు

25. క్రీ.శ. 1498లో వాస్కోడిగామా వచ్చినప్పుడు జామొరిన్ అనే రాజు ఉండేవాడు. అతడు ఏ రాజ్యానికి రాజు?

ఎ) తిరువనంతపురం బి) మైసూర్ సి) కాలీకట్ డి) శ్రీరంగపట్నం

26. ఆంగ్లేయులు ఏ మొగల్ చక్రవర్తి కాలంలో మొదటిసారి భారతదేశంలోకి వచ్చి వర్తకానికి అనుమతి పొందారు?

ఎ) బాబర్ బి) షాజహాన్ సి) అక్బర్ డి) జహంగీర్

27. మొట్టమొదటగా ఇండియాకు వచ్చిన యూరోపియన్లు?

ఎ) ఆంగ్లేయులు బి) ఫ్రెంచి వారు సి) డచ్ వారు డి) పోర్చ్‌గీస్ వారు

28. మొగల్ సామ్రాజ్య పతనం ఎవరి కాలం నుంచి ప్రారంభమైందని చెప్పవచ్చు?

ఎ) హుమాయున్ బి) అక్బర్ సి) షాజహాన్ డి) ఔరంగజేబు

29. ఢిల్లీపై దండెత్తి కోహినూర్ వజ్రాన్ని తీసుకుపోయిన పర్షియా రాజు?

ఎ) నాదిర్ షా బి) తైమూర్ సి) చంఘీజ్ ఖాన్ డి) షేర్‌షా

30. ఏ యుద్ధం ద్వారా మొఘలుల బలమంతా క్షీణించింది?

ఎ) మొదటి పానిపట్టు యుద్ధం బి) రెండవ పానిపట్టు యుద్ధం

సి) మూడవ పానిపట్టు యుద్ధం డి) తైమూర్ యుద్ధం

31. స్వతంత్ర హైద్రాబాద్ రాజ్య స్థాపకుడు?

ఎ) మీర్ కమ్రుద్దీన్ బి) అదిల్ షా

సి) ఇబ్రహీం నిజాం షా డి) కులీ కుతుబ్ షా

**జవాబులు**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1) సి | 2) బి | 3) డి | 4) డి | 5) బి | 6) బి | 7) డి | 8) ఎ |
| 9) ఎ | 10) డి | 11) బి | 12) బి | 13) ఎ | 14) సి | 15) ఎ | 16)ఎ |
| 17) సి | 18) బి | 19) ఎ | 20) బి | 21) బి | 22) సి | 23) ఎ | 24) డి |
| 25) సి | 26)డి | 27) డి | 28) డి | 29) ఎ | 30) సి | 31) ఎ | |

SAKSHI